మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
శుక్రవారం 5 ఏప్రిల్ 2024 పేజీలు 8

# పత్తాలేని పట్నం నరేందర్‌రెడ్డి

## - కొడంగల్ బిఆర్‌యస్‌లో భారీ కుదుపు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో ఓడిపోయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే బిఆర్‌యస్ నాయకుడు పట్నం నరేందర్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల తర్వాత పత్తాలేకుండా పోయారు. మొన్నటి ఎన్నికలే కాకుండా అంతకుముందు జరిగిన ఎన్నికల్లో పట్నం నరేందర్‌రెడ్డి రేవంత్‌రెడ్డిపై విజయం సాధించారు. అయితే ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. 14 అసెంబ్లీలో పోటీచేసిన బిఆర్‌యస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఇక్కడ రెండు చోట్ల తప్ప ఎక్కడకూడా గెలువలేదు. 12 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఘనవిజయం సాధించారు. ఒక్కసారిగా రాజకీయం మారిపోవడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కొడంగల్ నుండి నెగ్గిన రేవంత్‌రెడ్డి సిఎం కావడం చకచకా జరిగిపోయాయి. దీంతో కొడంగల్ తాలుకాలు కాంగ్రెస్ జెండా ఎగిరింది. పట్నం

మిగతా 2లో

# వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

## స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాలోవేసవిలో త్రాగు నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని త్రాగు నీటి సమస్యపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ శృతి ఓజా ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లో జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లతో కలిసి మిషన్ భగీరథ,పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో జిల్లాలో వేసవిలో త్రాగు నీటి సమస్య పై జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల పై ఆమె సమీక్షించారు. జిల్లాలో గ్రామాల్లో, పట్టణాల్లో త్రాగు నీటి వనరులు, డిమాండ్, సరఫరా, మిషన్ భగీరథ ద్వారా మంచి నీటి సరఫరా పరిస్థితి, నీటి సరఫరాకు తీసుకున్న చర్యలు,నీటి సమస్య లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు పై ఆమె సమీక్షించారు. త్రాగు నీటి సరఫరా సమస్య వస్తే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగు నీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు, వేసవిలో గ్రామ స్థాయిలో వేసవి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం గ్రామ,పట్టణ స్థాయి లో ప్రతి రోజూ సమీక్షిస్తున్న ట్లు తెలిపారు.జిల్లా లో త్రాగు నీటి సమస్య పకు నోడల్ అధికారి గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను నియమించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారి, మండల, మున్సిపాలిటీలో జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించి త్రాగు నీటి సరఫరా సమస్యపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పంచాయతీ అధికారులు, మిషన్‌భగీరథ అధికారులు కూడామండల, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారులతో సమన్వయముతో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం నీటి సమస్య లేదని అన్నారు. జిల్లాలో త్రాగునీటి సోర్స్ నుండి గ్రామాల్లో ఓ.హెచ్.ఎస్.అర్‌ల వరకు బల్క్ నీటి సరఫరాలో కాని, ఓహెచ్.ఎస్.అర్‌ల నుండి గ్రామాల్లో గృహాల వరకు నీటి సరఫరాలో ఎటువంటి సమస్యలేదని తెలిపారు. ఓ.హెచ్.ఎస్.అర్.ల నుండి బ్లీచింగ్ పౌడర్ క్లోరినేషన్ చేసిశుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో ఇబ్బంది ఉత్పన్నం అయితే గ్రామాల్లో ప్రత్యామ్నాయంగా వ్యవసాయ బోర్లు గుర్తించిన్నట్లు తెలిపారు. జిల్లా ఎల్లోర్

మిగతా 2లో

# అక్రమ వెంచర్‌లో రాళ్ల తొలగింపు

## - రాళ్లు మళ్లీ నాటితే కేసులు నమోదు చేస్తాం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని కురిమిద్ద రోడ్డులో గల ఈద్గ వెనుక భాగంలో ఉన్న సర్వే నెంబర్ 736/2ఏ, 736/4లో ఏర్పాటు చేసిన 6 ఎకరాల వెంచర్ అక్రమ వెంచర్ అని తెలిసి గత మూడు రోజుల క్రితం మున్సిపల్ అధికారులు ప్లాట్ల రాళ్లు తొలగించిన విషయం తెలిసిందే, అక్రమాలకు పాల్పడే రియల్ వ్యాపారులు తొలగించిన ప్లాట్ల రాళ్లను దర్జాగా మళ్లీ నాటారు, విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్, అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి గురువారం డోజర్, జెసిబి సహాయంతో పాతిన ప్లాట్ల రాళ్లను మళ్లీ తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ వెంచర్ల లో తొలగించిన ప్లాట్ల రాళ్ళను మళ్లీ పాతితే పోలీస్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు, మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని వెంచర్ల లేఅవుట్లపై పున:పరిశీలన చేస్తామని తెలిపారు, తమ దృష్టి కి వచ్చిన అక్రమ వెంచర్ల విషయంలో ఉపేక్షించేది లేదని చర్యలు తప్పవని పేర్కొన్నారు.

# 5కె రన్‌ను విజయవంతం చేయాలి

## - అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్వీప్ యాక్టివిటిలో భాగంగా ఏప్రిల్ 6 న నిర్వహించే 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, యువజన సర్వీసులు, విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. బాధ్యతాయుతంగా ఓటువేయడం పై ఓటర్లకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల కమిషన్ స్వీప్ యాక్టివిటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎక్కడైతే ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందో అక్కడ అవగాహన కార్యక్రమం ఎక్కువగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 6న ఉదయం 6.30 నుండి స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బస్ డిపో గుండా బాలుర పాఠశాల, గోపాల్ పేట్ రోడ్డు వరకు దాదాపు 800 మంది ఓటర్లలో 5కే రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికొరకు అవాసరమైన మౌలిక సదుపాయాలు తాగు నీరు, ఒ ఆర్.ఎస్ప్యాకెట్‌లు అల్పాహారంవంటివి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నాణ్యమైన సౌండ్ సిస్టమ్, అంబులెన్స్, పోలీస్ బందోబస్తు, అవసరమైన మేరకు పి.ఈ.డి. లు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడి 5కే రన్ ను ప్రారంభిస్తారని తెలిపారు. స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రావు, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, డి.ఆర్.డి. ఒ, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బందికి పక్కాగా శిక్షణ అందించాలి

## - ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం
## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపినారు. 18వ లోక్‌సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికలు నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్, ఉదయ్ కుమార్, గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్, మాట్లాడుతూపోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు

2లో





## సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

సెగ్మెంట్ శ్రైశైలం బ్యాక్ వాటర్ నుండి త్రాగు నీరు జిల్లాకు సరఫరా జరుగుతున్నట్లు మిషన్ భగీరథ ఎస్.ఈ. తెలిపారు. జిల్లాలో 441 జి.పి.లు,882 హ్యాబిటేషన్‌లకు 100 ఎల్.పి.సి.డి చొప్పున ప్రతి రోజూ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీలు, అంగన్ వాడిలు, పి.హెచ్.సి.లు,సబ్ సెంటర్‌లు, హాస్టళ్లకు కూడా మిషన్ భగీరథ త్రాగు నీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

● జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ జిల్లాలో మార్చి 7 నుండి 15 వరకు ప్రభుత్వ ఆదేశాలు ననుసరించి త్రాగు నీటి సమస్యపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్య గుర్తించి రిపేర్ లు చేసినట్లు తెలిపారు.జిల్లాలో 2425 బోర్ వెల్ మోటార్‌లలో 534 బోర్ వెల్ మోటర్లకు,101 హ్యాండ్ పంపు లకు రిపేర్ లు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు.19132 మీటర్‌లు మేర పైప్ లైన్‌లకు లీకేజీలు అరింకట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో పంచాయతీలలో పంచాయతీ త్రాగునీటి సరఫరా పై7 రిజిష్టర్‌లు నిరభిస్తున్నట్లు, పంచాయతీ కార్యదర్శి వద్ద క్లోరో స్కోప్‌ను అందుబాటులో ఉంచినట్లు, దీని ద్వారా నీటి నాణ్యతను పరీక్షించి నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని మహబూబ్ నగర్, జడ్చర్ల,భూత్పూర్ మున్సిపాలిటీలలో త్రాగు నీటి సరఫరా, డిమాండ్, ఓ.హెచ్.ఎస్.అర్.లు, శుద్ధిచేసే విధానం గురించి పబ్లిక్ హెల్త్ ఈ.ఈ వివరించారు. మున్సిపాలిటీలలో త్రాగు నీటి సమస్య రాకుండా ముందు గానే పవర్ బోర్ వెల్స్,మోటార్స్ సేకరించి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్. ఈ.వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ పుల్లారెడ్డి, గ్రిడ్ ఈఈ పుట్టా వెంకటరెడ్డి,పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం ఆమె మహబూబ్‌నగర్ మండలం జైనల్లిపూర్, గాజులపేట భూత్పూర్ మండలం నెహ్రూనగర్‌లలో అధికారులతో కలిసి పర్యటించి త్రాగు నీటి సరఫరా పై గ్రామస్థులు తో మాట్లాడారు.అదే విధంగా పాఠశాలలు, అంగన్ వాడి లను సందర్శించి మంచి నీటి సరఫరా పై అడిగి తెలుసుకున్నారు.మిషన్ భగీరథ ఎస్. ఈ.వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ పుల్లారెడ్డి, గ్రిడ్ ఈఈ పుట్టా వెంకటరెడ్డి లు ఉన్నారు.

## పత్తాలేని పట్నం నరేందర్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

సోదరులలో ఒకరైన మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి ఆయన సతీమణి బిఆర్‌యస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. అదే బాటలో నరేందర్‌రెడ్డి కూడా చేరుతారని అంతా భావించారు. ఇప్పటివరకు కూడా నరేందర్‌రెడ్డి చేరిక ఊసే లేకపోవడంతో కాంగ్రెస్‌లో చేరుతారా? లేదా అనే ప్రశ్న ఉత్పన్నమైంది. మరో ప్రక్క బిఆర్‌యస్ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒక్కక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అయితే బిఆర్‌యస్‌కు పెద్ద దిక్కు అయిన పట్నం నరేందర్ రెడ్డి మాత్రం కొడంగల్ నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడకపోవడంతో కార్యకర్తల్లో తీవ్ర అంసతృత్తి నెలకొంది. పార్టీ నేతలు కార్యకర్తలు ఒకరికి వారే యమునా తీరే అన్న విధంగా దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.

## పక్కాగా శిక్షణ అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తొలి విడత శిక్షణ ఇప్పటికే జరిగిందని, ఎన్నిక నిర్వహణ విధానంలో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వి.వి.ప్యాట్‌ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని, పోలింగ్ అనంతరం సమర్పించే స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ కవర్స్, పి ఓ డైరీ, 17 ఏ 17 సి ఫార్మ్లు లపై తలెత్తే సందేహాలను నివృత్తి చేశారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పిఓలు, ఎపిఓలు అవగాహన కొరకు హ్యాండ్ బుక్ (కరదీపిక) అందచేస్తున్నామని క్షుణ్ణంగా ప్రతి అంశాన్ని చదవాలని పేర్కొన్నారు. బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ఏర్పాటు చేయాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు.అనంతరం ఎన్నికల సిబ్బంది గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎదుర్కొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ,ఈసారి పార్లమెంట్ ఎన్నికలలో అలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గోపాల్ జిల్లా ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమాలలో పాల్గొన్నా గద్వాల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గంలో సంఘాల గ్రామంలోని వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బి.ఆర్ ఇమ్మానియేల్, జమ్మిచేడు రాము నాయుడు, ఎస్ కే రఫీ, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# ఉచితంగా ఆయుర్వేద మందుల పంపిణీ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** డాక్టర్ లావణ్య ఆయుర్వేదిక్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోపక్షవాత ఇతర రోగులకు ఆయుర్వేద మందులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని బాలాజీ నగర్ లో ప్రారంభించారు. డాక్టర్ లావణ్య ఆయుర్వేదిక్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు డాక్టర్ లావణ్య మాట్లాడుతు రోగుల దగ్గరికి వెళ్ళి వైద్యం అందించడంలో మార్గదర్శకత్వం వహించిందన్నారు. తెలంగాణలో ఆయుర్వేద మందుల పంపిణీకి అంకితమైన తొలి ఛారిటబుల్ ట్రస్ట్‌గా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఆమె అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని అనారోగ్యానికి గురైన పేషెంట్ ముక్తదిర్ బాబా నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, నాగి రెడ్డి మరియు సి.జి. గోవర్ధన్ మాట్లాడుతూ యువకులు. పక్షవాత ఇతర రోగుల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడమే ట్రస్ట్ యొక్క లక్ష్యమని, అధికారుల, రాజకీయ ప్రముఖుల నుండి మద్దతును పొంది, సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పిందన్నరు. ప్రారంభించిన సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ లావణ్య మాట్లాడుతూ, ఆర్థిక కంగా ఇబ్బందులు పడుతున్నా రోగులకు వారి ఆరోగ్య సమస్య పరిష్కరించడంలో మరియు మొత్తంగా మెరుగుపరచడంలో ఆయుర్వేద ఔషధం యొక్క ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, నాగి రెడ్డి మరియు సి గోవర్ధన్ యువకులు పాల్గొన్నారు.

# మరోసారి గొప్ప మనసును చాటుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే

### - మహిళ కడుపులో నుంచి 10 కేజీల కంతి గడ్డను ఆపరేషన్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** బల్మూర్ మండలం కొండనాగుల గ్రామ అనిత అనే మహిళ గత సంవత్సరం నుండి కడుపులో కంతి తో బాధపడుతూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో స్వయంగా వైద్య సేవలు అందిస్తూ 10 కేజీల కంతి గడ్డను ఆపరేషన్ చేసి బయటకు తీసి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు.ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఇప్పటివరకు వరసగా ప్రభుత్వ ఆసుపత్రిలో స్వయంగా వైద్య సేవలు అందిస్తూనే ఉన్నా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను పలువురు అభినందిస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే రాష్ట్రంలో ఎంతో మంది ఏమ్మెల్యే లు డాక్టర్లు ఉండి డాక్టర్ వృత్తిని మర్చిపోకుండా ఆపదలో ఉన్న వారికి వృత్తిపరమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు.

# బీసీలను విస్మరించే పార్టీలకు ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం

### - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు డేగ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో బీసీ సంఘం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు టికెట్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్న రాజకీయ పార్టీలను గుర్తించి ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి రాజకీయంగా బుద్ధి చెబుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు నేడు అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ విముక్తి కోసం వేలాదిమంది బడుగు బలహీన వర్గాలు ప్రాణ త్యాగాలతో బలిదానాలు గావిస్తే నేటి వచ్చిన తెలంగాణను రెండు మూడు శాతం లేనటువంటి అగ్రకులాలు రాజకీయంగా చెరబట్టాయని రాజకీయ గుత్తాధిపత్యంతో రెండు కులాలే రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాయని ఆయన ఆరోపించారు జనాభాలో 60% పైగా ఉన్నటువంటి బీసీలను అన్ని రాజకీయ పార్టీలు విస్మరించి గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ లు ఇవ్వకుండా అన్యాయం చేశారని దానికి కొనసాగింపుగానే ప్రస్తుతం జరుగుతున్నటువంటి పార్లమెంటు ఎన్నికల్లో బీసీలను పూర్తిగా విస్మరించాయని ఆయన మండిపడ్డారు ప్రస్తుతము జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 17 పార్లమెంటు స్థానాలకు గాను 9 పార్లమెంటు స్థానాలు కేటాయించాలని బీసీలు డిమాండ్ చేస్తుంటే టిఆర్ఎస్ ఆరు, బిజెపి 5, కాంగ్రెస్ 3, టికెట్లు మాత్రమే బీసీలకు టికెట్లు ఇచ్చి తీవ్రంగా అన్యాయం చేశారని అన్నారు తెలంగాణ రాష్ట్రం అరశాతం లేని వేలుమలు ఐదు శాతం లేని రెడ్లు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని 60 శాతం ఉన్న బీసీలను రాజకీయంగా అనిచి వేస్తున్నారని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రం కంటే గత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత ఉండేదని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీసీల రాజకీయ ప్రాతినిధ్యం క్రమంగా తగ్గుతూ వస్తుందని ఆయన అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 54 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 18 మందికే బీసీ ఎమ్మెల్యేలు పరిమితమైపోయారని, గతంలో 12 మంది బీసీ మంత్రి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇద్దరికే పరిమితం అయిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇక పాలమూరు జిల్లా అగ్రకులాలకు నిలయమైందన్నారు పాలమూరు జిల్లాలో 60 శాతం ఉన్న బీసీలను బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు బీసీలకు అనిచి వేస్తున్నాయని ఆయన ఆరోపించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో 14 అసెంబ్లీ స్థానాలకు గాను ఏడు అసెంబ్లీ స్థానాలు ఇవ్వాల్సిందిగా కేవలం మూడే బీసీలకు అవకాశం ఇచ్చి మిగతా స్థానలు ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆయన అన్నారు ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలు ఉంటే ఒకటి ఎస్సీ రిజర్వ్ పోగా మిగిలిన మహబూబ్నగర్ జనరల్ పార్లమెంట్ స్థానంలో బిజెపి టీఆర్ఎస్ కాంగ్రెస్ కుమ్మక్కై రెడ్డి సామాజిక వర్గానికి టికెట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు ఇదేవిధంగా కొనసాగితే దొరల పటేళ్ల పాలనకు చరమగీతం పాడి బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా రాజకీయ కార్యాచరణతో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు పాలమూరు జిల్లాలో ఉన్నటువంటి బీసీలు పార్టీలకతంగా ఆలోచించి బీసీ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్. బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు సింగం నాగేష్ .బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌడుగు మహేష్ యాదవ్. ఎంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈ పడేసాబ్ రాజు మహేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని కలెక్టర్ చాంబర్ నుంచి జిల్లాలోని తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ పరమైన అంశాలపై వచ్చిన దరఖా స్తులను పరిష్కరించి నివేదిక సమర్పించాలన్నారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా ఓటరు జాబితలో %టశీతీఎ% 6- చెర్పులు, చేయటం, రెవెన్యూ పరమైన అంశాలపై వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని,అధికా రులకు సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చూపడంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. జాతీయ రహదారి కింద ఉన్న, ప్రభుత్వ భూములు, ధరణిలో మారాలన్నారు, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి, పోలింగ్ స్టేషన్లో ఏర్పాట్లు, ఇసుక పెనాల్టీలు, ఇసుక లభ్యత,ఇతర అంశాలపై సమీక్షించారు సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, డబల్ బెడ్ రూమ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వైద్యం భాస్కర్, ఆర్.డి.ఒ, నవీన్, సర్వేయర్లు, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసినా మాజీ సర్పంచ్ గంగా రవి నాయక్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ మండల పరిధిలోని నేరళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనే యస్వామి దేవాలయ నిర్మాణం కోసం 21వేల 116 రూపాయలను తన వంతు సహాయం అందజేయడం జరిగిందని జాలుగడ్డ తండా మాజీ సర్పంచ్ గంగా రవి నాయక్ తెలిపారు. గురువారం ఈమెరకు ఆలయ కమిటీ నిర్వాహకులకు ఖలీల్, యాదయ్య లకు విరాళం అందజేసినట్లు గంగా రవి నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు గంగా రవి నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన జనంపల్లి దుష్యంత్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రములోని పోలీసు స్టేషన్ పక్కన చలివేంద్రం కాకర్లపాడు నరేష్,అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చలివేంద్రాన్ని జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి రుబ్బెన కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమాజ సేవకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ పుట్టి అంజయ్య శివ రాములు ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ధ్వజ స్థంభం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో బిజెపి యువనేత కొండసత్యయదవ్



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** నారాయణ పేట మండల పరిధిలోని బండగొండ గ్రామ గ్రామంలో గురువారం శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా బిజెపి యువనేత కొండ సత్య యాదవ్ పాల్గొన్నారు గ్రామస్తులు ఆలయ అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల ఏర్పాటు గురించి ఎమ్మెల్యేకు వినతి పత్రం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ యువకులు ఊరిలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు గురించి గౌరవ ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. వెంకటాపూర్ నుంచి నాగసానిపల్లికి వెళ్ళు దారిలో ఊరి దగ్గరలో చెరువుకట్టపై రాత్రి సమయంలో నడుచుకుంటూ కాలినడకన వెళ్లే రైతులు, గొర్ల కాపర్లు...రాత్రి సమయం కాలినడకన తిరుగుతుంటారు. కాలినడకన తిరుగు బాటసారులకు రాత్రి వేళలో విష పురుగులు చెరువు కట్టపై కనబడటంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇట్టి విషయం పై విద్యుత్ అధికారులు స్పందించి... చెరువుకట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని.... వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నా గౌడ్,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, మరియు కృష్ణ గౌడ్, వీరబ్రహ్మం, శివ కుమార్, ఏ హరీష్ గౌడ్, సాయిబాబా, హరీష్ పాల్గొనడం జరిగింది.

# ఇసుక సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

### - మానవహక్కుల - పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు కొంగళ్ల కృష్ణయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ఫిల్టర్ ఇసుక సరఫరా చేసే వారిపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు కొంగళ్ళ కృష్ణయ్య అన్నారు.నిరంతరం సూర్య దినపత్రికలో ప్రసారం అవుతున్న వార్తల గురించి ఆయన స్పందిస్తూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక ఉచితంగా వాగులలో నుండి తీసుకుపోవచ్చు అని ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ఫిల్టర్ ఇసుక తయారు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వాహనాలను యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ పోలీసు అధికారులు కోరారు.ఎక్కడ ఇసుక రీచ్‌లు ఉంటే అక్కడ వెళ్లి ఇసుక ఉచితంగా తీసుకుపోయే అవకాశం ప్రభుత్వం కల్పించిన విషయం తెలుసుకోవాలి అని అన్నారు.పంట పోలాలలో మట్టి తవ్వి ట్రాక్టర్‌లతో, టిప్పర్‌లతో నీటితో ఫిల్టర్‌చేసి కృత్రిమ ఇసుక తయారు చేయడం చట్టపరమైన నేరంగా పరిగణిస్తారు అని అన్నారు.దీనిని ప్రతి ఒక్కరూ పాటించే భాద్యత అని సూచించారు.సామాన్య ప్రజలు, చుట్టుపక్కల ఉన్న రైతులు కూడా భాద్యత ఉండాలని తెలిపారు.కొందరు తమ స్వంత పొలంలో మట్టిని అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు, మరి కొందరు నాయకుల అండదండలతో జేసీబీ, ట్రాక్టర్, టిప్పర్‌లను కొనుగోలు చేసి లక్షలరూపాయలు వ్యాపారం చేస్తున్నారు. వారి ఆర్థిక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.ఈ తతంగం అంతా కొనసాగుతోంది అంటే వారి వెనుక బలమైన వ్యక్తుల అండదండలతో నడుస్తోందని అని ఆయా గ్రామాల ప్రజలు రైతులు చెబుతున్నారు.ఏది ఏమైనా ఫిల్టర్ ఇసుక సరఫరాను అడ్డుకట్ట వేసేందుకు అధికారులు మరింత బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫిల్టర్ ఇసుక రవాణా అడ్డుకట్ట వేసే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపరచుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగ పరుచుకొని మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి రైతులకు సూచించారు. గురువారం అంబటిపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో లింగాలలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార సంఘం కార్యలయ అసిస్టెంట్ రిజిస్టర్ రవి కుమార్, సినియర్ ఇన్స్పెక్టర్ నారాయణలతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులు,దళారులకు సంప్రదించవద్దని ఎవరైనా ప్రలోభాలకు గురి చేసిన అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. తేమశాతం 17% లోపు ఉండాలని కనీస మద్దతు ధర క్వింటాల్ కు ఏ గ్రేడ్ రకానికి రు.2203 పొందలన్నారు. సాధారణ రకానికి రు.2183 చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రమాణాలకు అనుగుణంగా తప్పక శుభ్రపరిచి, ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులు తమ ధాన్యం సుమారు ఒక కిలో నమూనా ను ధాన్యం కొనుగోలు కేంద్రంలో చూపి, టోకెన్ పొంది టోకెన్లో చూపిన తేదీన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం తీసుకొని రావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కల్లం నుండి నేరుగా ధాన్యాన్ని మిల్లుకు తరలించరాదన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికే తీసుకురావాలన్నారు. తేమ శాతం ఖచ్చితంగా 17% లోపు ఉండేటట్లుగా చేసి మీ టోకెన్ ప్రకారం కేటాయించిన రోజు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. టోకెన్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని రాకూడదన్నారు. ధాన్యం తూకం వేసిన తరువాత రైతులు విధిగా కొనుగోలు రశీదు పొందాలన్నారు. రైతులు తమ ధాన్యం అమ్ముకోవడంలో ఏదైనా సమస్యలు ఎదురైనట్లైతే తమకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మానస, పిఎసిఎస్ సిఈఓ పాండు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### - నడిగడ్డ ప్రాంతానికి భారతీయ జనతా పార్టీ తీరని అన్యాయం చేసింది
### - విలేకరుల సమావేశంలో వెల్లడించిన గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**ఐజ మేజర్ న్యూస్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మల్లు రవి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్ ఆదేశానుసారం గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా అయిజ పట్టణ పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండి గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ బిజెపి పార్టీలు తెలంగాణ రాష్ట్రంలో అవినీతితో రాజ్యమేలాయని విమర్శించారు. అందుకే మొన్నటి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ ను ప్రజలు ఇంటికి పంపించారని.. అదే రీతిలో బిజెపిని కూడా పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటికి పంపించాలని ప్రజలను కోరారు కర్ణాటక రాష్ట్రంలో ఆల్మట్టి అప్రబద్ధ అను రెండు డ్యాములకు జాతీయ హోదా కల్పించి తెలంగాణ రాష్ట్రానికి కాకుండా నడిగడ్డ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని దుయ్యపట్టారు. ప్రతి రాష్ట్రంలో ఒక ప్రాజెక్టుకు మాత్రమే జాతీయ హోదా కల్పించే చట్టం ఉండగా కర్ణాటకలో రెండు ప్రాజెక్టులకు ఎలా కల్పించారని ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారని బిజెపి పై నిప్పులు జరిగారు.కరోనా సమయంలో మూతపడ్డ ఇండస్ట్రియల్లను కాపాడకుండా 14 లక్షల ఉద్యోగులను బజారుపాలు చేశారని బిజెపిని విమర్శించారు తెలంగాణ ప్రాంతంలో నడిగడ్డ ప్రాంతానికి రావాల్సిన రైతు ధాన్య నిలువ గల కర్మగారాలను రాకుండా బిజెపి అడ్డుకొని తీరం నష్టం చేసిందన్నారు,ఈ విధంగా చెప్పుకుంటూ పోతే బిజెపి చేసిన అభివృద్ధి దేశంలో ఎక్కడా లేదని కేవలం మతాల, కులాల మధ్య చిచ్చులు పెట్టి ఓట్లను దండుకుంటుందే తప్ప ఏనాడు అభివృద్ధి విషయంలో ముందడుగు వేయలేదని మోదీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, మండల అధ్యక్షులు జయన్న ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిలేటి,జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు,బీసీ సెల్ ఉపాధ్యక్షులు పాండురంగ, కౌన్సిలర్ రాణేమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో లిక్కర్ పట్టివేత



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జాకీర్ హుసైన్ అనే వ్యక్తి నారాయణపేట నుండి కొల్లంపల్లి కి ఆటోలో అక్రమంగా మద్యం తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు అంబేద్కర్ చౌరస్తాలో దాడులు నిర్వహించి పట్టుకొని విచారించగా 46.65 లీటర్ల లిక్కర్ పట్టుకొగా వాటి విలువ 33,080/- రూపాయలు ఉంటుందని ఈ సందర్భంగా పేట ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న జాకీర్ హుస్సేన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు అక్రమంగా నగదు, లిక్కర్, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ చేస్తే వాటికి సంబంధించి తగిన పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలంలోని తిమ్మాపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి వారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది వరి ధాన్యము మద్దతు ధర గ్రేడ్ ఏ రకము 220౩౦౦ రూపాయలు సాధారణ రకము 218౩౦౦ రూపాయలుగా నిర్ణయించబడింది కావున రైతులందరూ వరి ధాన్యాన్ని తేమశాతం 17 లోపు వచ్చే విధంగా ఆరబెట్టుకుని వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాల్సిందిగా వ్యవసాయ విస్తరణ అధికారి రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి రవీంద్రమ్మ విఓ ఏ వేణుగోపాల చారి మరియు రైతులు నడిపి బీసన్న శీను ఈశ్వర్ కాశపోగు రాముడు శివ నాయుడు కళావతమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన మంత్రి



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండలం పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ యాదవ్ గత కొన్ని రోజులుగా గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ గత వారం రోజుల నుంచి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నిమ్స్ హాస్పటల్ కి వెళ్లి గూడెం గోవింద యాదవ్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ గోవిందు యాదవ్ వైద్య విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటామని వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇవ్వడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** జనంపేట గ్రామనికి చెందిన కొత్త కాపు కావ్య కు సంబందించిన లిసీఎం ఆర్ రిలీఫ్ ఫండ్ 18 వేయిల చెక్కును వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి సహకారంతో ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బాధితురాలి భర్త హనుమంతు రెడ్డికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు అందచేశారు. ఆపత్కాలంలో స్పందించిన ఎమ్మెల్యే కావ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నాగౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లి కురుమన్న,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లిజే ఆశన్న, మరియు శ్యామ్ సుందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి,వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామం వద్ద చోటుచేసుకుంది ఎందుకు సంబంధించి ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ మండలం నాగనులు గ్రామానికి చెందిన ఎల్ లక్ష్మయ్య 65అనేవ్యక్తి గురువారం మండల పరిధిలోని పాలెం గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని తిరిగి వెళుతుండగా వెంకటాపూర్ స్టేజి వద్ద స్కూటీ అదుపుతప్పి రోడ్డుపైన పడడంతో తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# వస్తున్నాం మయ్యో మల్లయ్య ..







**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** మహారాష్ట్ర కర్ణాటకలో మార్చి నెలలో హెూలీ సంబరాలు జరుపుకొని. మరుసటి రోజు నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైల కొండకు పాదయాత్రగా రైచూర్ రహదారి వెంబడి అలంపూర్ చేరుకొని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర దర్శనం అనంతరం పవిత్రమైన తుంగభద్ర నదిదాటికర్నూలు జిల్లాలో శ్రీశైలం కొండకు మహారాష్ట్ర కర్ణాటక భక్తులు లక్షల్లో పాదయాత్రగా చేసుకుంటూ వెళ్తున్నారు. శ్రీశైల మహా క్షేత్రంలో ఉగాది మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. మరోవైపు ఈ వేడుకలను చూసేందుకు లక్షల సంఖ్యలో కన్నడ భక్తులు కాలినడకన నల్ల మల్ల అడవి గుండా భక్తులు శ్రీశైల భ్రమరాంబికా దేవిని తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తారు. శ్రీశైల మల్లికార్జున అల్లునిగా భ్రమరాంబకు చీర సారెలు తీసుకొని ఎండను లెక్కచేయకుండా భ్రమరాంబికా మల్లికార్జున స్వామి శ్రీశైలానికి భక్తులు కాలినడకన యాత్ర ప్రారంభమైంది. ఉగాది నాటికి చేరుకునేలా తమ మొక్కులు తీర్చుకోవాలంటూ పాదయాత్రలకు అంకురార్పణ గావించారు. మల్లయ్య విగ్రహాన్ని మూసుకొని కాలినడకన కొంతమంది యువకులు కాళ్లకు కర్రలు కట్టుకొని నడుస్తున్నారు. కర్ణాటక నుంచి ఒక భక్తుడు 50 కేజీల జొన్నల మూటను శ్రీశైలం తీసుకెళ్తున్నారు. ఆవులు గుర్రాలు ఎద్దులు కొందరు భక్తులు శ్రీశైలం అదే విధంగా భుజంపై పల్లకిని మూసుకుంటూ శ్రీశైల కొండకు వెళ్తున్నారు. సుదూర ప్రాంతాలైన బళ్లారి. హెూస్పేట. హుబ్లీ .మాన్వి .గదకు. బాగల్ కోట్ .గుల్బర్గా మహారాష్ట్ర .సోలాపూర్., రాయచూర్ .తదితర ప్రాంతాల నుంచి భక్తులు ప్రతిరోజు తెల్లవారుజామున 3 గంటలకు ప్రారంభమైన పాదయాత్ర ఉదయం 11 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్రలో రైచూర్ రహదారి పొడవున శ్రీశైలం వెళ్లే భక్తులకు గద్వాల్ అల్లంపూర్ నియోజకవర్గం వారు శ్రీశైల భక్తులకు మంచి నీళ్లు మజ్జిగ. పండ్లు .భోజనాలు. చలువ పందిర్లు .వైద్య సౌకర్యాలు. కర్ణాటక మహారాష్ట్ర భక్తులకు సేవలు చేస్తున్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి : డిఆర్డిఏ డీపీఎం అరుణాదేవి





**నాగర్ కర్నూల్,మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూలు మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలో %×.ఖ్రా%. గ్రామ సమైక్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఏ డీపీఎం అరుణాదేవి గురువారంప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులు దాన్యంలో తేమ శాతం తక్కువగా ఉండేలా, తాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 104 కొనుగోలు కేంద్రాలకు గాను గురువారం జిల్లా వ్యాప్తంగా 40 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఎండలను దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏపిఎం ప్రభాకర్, సీసీలు కమిటీ మెంబర్లు గ్రామ ప్రజలు, రైతులు, పాల్గొన్నారు.

# బీసీ వ్యతిరేక పార్టీల అభ్యర్థులను ఓడిద్దాం

### - బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో పాటు, బీసీ వ్యతిరేక పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జడ్చర్ల మండల కేంద్రంలోని బిసి సేన కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో మెజారిటీ ఓటర్లు ఐనా బీసీలను విస్మరించి సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహారించారని అన్నారు. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు మహబూబ్‌నగర్ పార్లమెంటు సీటు కేటాయించి మరో మారు బీసీ వ్యతిరేకతమ చాటుకున్నాయని ఆయా పార్టీల తీరుపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో బీసీ జపం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ సొంత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకే నామినేటెడ్ పోస్టులు, పార్లమెంటు సీట్లు కేటాయించడం శోచనీయం అన్నారు. నామ్ కే వాస్తే అన్నట్టు బీసీలకు కేవలం 3 సీట్లు కేటాయించి రాజకీయంగా అణచి వేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో బిసి వ్యతిరేక పార్టీలకు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీసేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట శేఖర్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, జిల్లా నాయకులు కుర్వ గడ్డ పల్లి గోపాల్, నియోజకవర్గ కార్యదర్శి రామస్వామి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు గోపాల్, వెంకటేష్, శివ శంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# లాల్ కోట క్రాసింగ్ రోడ్డు వద్ద బస్సులు ఆపాలి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండలంలోని బండర్ పల్లి, లాల్ కోట క్రాస్ రోడ్డు వద్ద నారాయణపేట, మక్తల్, రాయచూర్, హైదరాబాద్ వెళ్లే అన్ని ఆర్టిసి, ఎక్స్ ప్రెస్, ఆర్డినరీ బస్సులు ఆపాలని టి ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పి యాదగిరి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాల్ కోట క్రాస్ రోడ్డు సమీపంలో బస్టాండ్ ఏర్పాటుచేసి బస్సు లు ఆపాలని బుధవారం చౌరస్తాలో కలపత్రాలు పంచి, నిరసన తెలపడం జరిగింది. లాల్ కోట క్రాసింగ్ లో బస్సు లు ఆపడం వలన దేవరకద్ర నారాయణపేట నియోజక వర్గాల 15 గ్రామాలతో పాటు వివిధ గ్రామాలకు వెళ్లే వారికి మేలు జరుగుతుంది అన్నారు. మేము చేసే ఈ ప్రయత్నానికి సబ్బండ ప్రజానీకం సహకరించాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గం లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే కృష్ణ రైల్వే లైన్ కు కలుస్తుంది. కృష్ణ నుండి ముంబైకి రైల్ సౌకర్యం అణువుగా ఉంటుందని ఆయన అన్నారు. రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ఇదొక ఉద్యమముగా మలుచుకొని అన్ని గ్రామాల ప్రజలు ఆర్టీసీ ఆర్ ఎం, ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ, ఎంపీ, ఆర్టీసీ కార్యనిర్వాక యజమానానికి ప్రతి గ్రామపంచాయతీ నుండి తీర్మానం చేసి వినతి పత్రాలను పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టీ ఎఫ్ టి యు, టి పి వి నాయకులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ పదవి లేకున్నా ప్రజల మధ్యల ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీనియర్ టీపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం శుభ పరిణామన్నారు, ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు, కాంగ్రెస్ ప్రజా పాలనలో ఈ ప్రాంతం సుభిక్షమవుతుందన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో సంజీవ్ వెడ్స్ మానస ల వివాహం లో పాల్గొన్నటువంటి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న గౌడ్,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## భద్రత కల్పించాలని వినతి

**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** ప్రగతిశీల సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్‌కు భద్రత కల్పించాలని జాతీయ అధ్యక్షుడు సునీల్ కుష్వాహ ఎన్నికల అధికారులను కోరారు. ఇందుకు ఇప్పటికే జిల్లా పోలీస్ అధికారులకు విన్నవించగా వారు పట్టించుకోవడం లేదు అన్నారు. ఇప్పటికైన జిల్లా పోలీస్ అధికారులు ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు అబ్దుల్ ఖాదర్‌కు భద్రతకల్పించాలని, లేని పక్షంలో ఆందోళన దిగుతామన్నారు.

## తుక్కుగూడలో జరిగే జన జాతర సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలి

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూళ్ల నర్సింలు



**మద్దూరు మేజర్ న్యూస్ :** గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఏ రేవంత్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జి ఏ తిరుపతి రెడ్డి గారి ఆదేశానుసారం తుక్కుగూడ "జన జాతర"సభ ఏప్రిల్ 6న సాయంత్రం 04.00 గంటలకు భారీ బహిరంగ సభ జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల. ఈ కార్యకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ హాజరవుతారు కావున ఉమ్మడి మద్దూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయలాన్నారు ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూళ్ళ నర్సింహా మరియు మండల నాయకులు సంజివ్, కల్లాప్ సతీష్ ,వెంకట్ తది తరులు పాల్గొన్నాను.

## ట్రాక్టర్ కిందపడి విద్యార్థి మృతి



**కృష్ణ మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలోని కున్సి సమీపంలో గురువారం ఉదయం ట్రాక్టర్ కిందపడి విద్యార్థి మృతి చెందాడు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం ఆలంపల్లి గ్రామానికి చెందిన కావలి ప్రకాష్ (14) తండ్రి హనుమేష్ అనే 9వ తరగతి విద్యార్థి.. ప్రతిరోజూ మాదిరిగానే గురువారం ఆలంపల్లి నుంచి కున్సిలోని పాఠశాలకు మిత్రులతో కలిసి తన సైకిల్ పై చదువుకోవడానికి బయలుదేరినాడు. మార్గమధ్యలో టిఎస్ 38టీ1378 గల ట్రాక్టర్, డ్రైవర్ దోడ్డి రాజు పత్తి లోడుతో వెళ్తు డ్రైవర్ నిర్లక్ష్యంతో ట్రాక్టర్ ట్రాలీ ఆ విద్యార్థికి తగిలి కింద పడటంతో ట్రాలీ టైర్ తలపై దూసుకుపోవడంతో తీవ్ర రక్తస్రావంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందడంతో మృతిడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలి : సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం





**మక్తల్, మేజర్ న్యూస్:** మండు వేసవిలో ప్రజలకు ఎలాంటి తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని యంపీపీ వనజాదత్తు అధికారులకు సూచించారు. ఆమె అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వైస్ యం.పీ.పీ, రామేశ్వరి, యం.పీ.డీ.వో గోవింద్ రావు, తహసిల్దార్ సువర్ణరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలకు ఈనెల 1వ తేదీ నుంచి వేతనం రోజుకు 272 రూపాయలు నుంచి 300 రూపాయలకు పెంచినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఇక సాగునీటి అధికారులు మాట్లాడుతూ, రబీ సీజన్ లో సాధ్యమైనంత వరకు వరి పంట కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని ఇప్పటికే సూచించామని, రాబోయే రోజుల్లో ఈ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. సత్యారం నుంచి జూరాల వరకు రహదారి బాగు చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను సభ్యులు కోరారు. వేసవిలో కరెంట్ కోతలు లేకుండా చూడాలని సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో రహమత్, ఎంపీటీసీలు బల్ రాం రెడ్డి, ఆశిరెడ్డి, లక్ష్మీ, ఇతర ఎంపీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## బహుజనుల త్యాగాలతో తెలంగాణ - పరిపాలన మాత్రం అగ్రవర్ణాల చేతుల్లో

### - సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తాం - జాతీయ అధ్యక్షులు జాదుల శ్రీనివాస్ గౌడ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి బహుజనుల త్యాగాలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం పరిపాలనలో మాత్రం బీసీ బహుజన కులాలకు పదవులు దక్కకుండా అగ్రవర్ణాల చేతిలో పరిపాలన ఉండి బీసీ బహుజనుల వర్గాలకు పదవుల విషయంలో సామాజిక న్యాయం లభించలేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాదుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రానికి చేరుకున్న వారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీ బహుజనుల కులాలు కనీస పరిపాలన స్థానాలను ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయకపోవడం దారుణమని ఈ వైఖరి మార్చుకోవాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు బహుజన సంబంధ కులాలు చేసిన ఆత్మబలిదానాల వల్ల తెలంగాణ రాష్ట్రానికి విముక్తి జరుగుతే వారికి కనీస సదుపాయాలు కనీస పదవులు, అసెంబ్లీ, ఎమ్మెల్సీ, పార్లమెంట్ స్థానాలలో పదవులు దక్కకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు నిధులు నియామకాలతో మోసం చేసి గద్దెనెక్కి బహుజన కులాలను వెనుకబాటుకు గురి చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛ సమానత్వం ఆత్మగౌరవం పేరుతో అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ పాలన పేరుతో మోసం చేస్తూ ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన రెడ్ల రాజ్యం తీసుకొచ్చిందని అన్నారు. బహుజనులకు సామాజిక న్యాయం జరిగేంతవరకు ప్రతి బహుజనుడు పోరాడవలసిన సామాజిక తిరుగుబాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు పార్టీలు కుల సిద్ధాంతాలతో మత సిద్ధాంతాలతో కాకుండా జనాభా దామాషాతో బీసీ బహుజన కులాలకు సామాజిక న్యాయం చేయాలని లేదంట

## దేవాలయాల పరిరక్షణకు కృషి చేయాలి

### - శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల ద్విగ్విజయానికి సహకరించాలి

### - రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్



**లింగాల:** ప్రాచీన, సంస్కృతి సాంప్రదాయాలకు తార్కాణంగా నిలిచే దేవాలయాలను పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ అన్నారు.లింగాలలోని ఎంతో ప్రశస్తి గల పురాతన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమిని పురస్కరించు కొని నిర్వహించుకునే బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలోని గిరిజనులు అధికంగా నివసించే లింగాలలో ఎంతో చరిత్ర కలిగి కొలిచిన వారికి కొంగుబంగారంగా భక్తులచే కొలువబడే శ్రీ కోదండ రామస్వామి ఆలయ విశిష్టతను కాపాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గ్రామస్తుల సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకొని రామాలయ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టే ఇలాంటి జాతర వేడుకలు మరుగున పడకుండా భవిష్యత్ తరాలకు అందించుటకు తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయాల అనుగుణంగా బహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. గ్రామస్తులు ఎంతో విశ్వాసంతో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించే అవకాశం ఇవ్వడం తన బాధ్యతను మరింత పెంచిందని ఉన్నారు. జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో మౌళిక సదుపాయాలు కల్పించి అందరి సహకారంతో ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిని సందర్శించిన వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గత మూడు రోజుల నుండి నీళ్ల సదుపాయము లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం చిన్నంబావి మండల కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ స్థానిక జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మకు తెలియజేయగా తక్షణమే జడ్పీ చైర్మన్ దృష్టికి మరియు మిషన్ భగీరథ అధికారులకు కస్తూర్బా పాఠశాలలో 200 మంది విద్యార్థులు నీటి సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్న విషయం తెలియజేయగా తక్షణమే పరిష్కరించాలని జడ్పీ చైర్మన్ జిల్లా అధికారులకు ఆదేశించగా సంబంధిత అధికారులు యుద్ధ ప్రతిపాదికగా చర్యలు తీసుకొని సమస్య పరిష్కారం చేసి భగీరథ వాటర్ ను చిన్నంబావి మండల కస్తూర్బా పాఠశాలకు ఇవ్వడం జరిగినది స్థానిక జడ్పిటిసితో పాటు వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థునీయులతో చర్చించి వారి యొక్క సమస్యలను తెలుసుకొని ఇక నుండి నీటి సమస్య రానివ్వకుండా అధికారులను ఆదేశించడం జరిగినది విద్యార్థినీలు చక్కగా చదువుకొని ప్రతి ఒక్కరు పోటీ తత్వంతో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మండలానికి జిల్లాకి మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని సందర్భంగా జడ్పీ చైర్మన్ విద్యార్థులకు ఉపదేశించారు.

## వాహనాల తనిఖీల్లో ఏలాంటి రశీదులు లేని 4,73,500/- రూపాయలు సీజ్



గద్వాల మేజర్ న్యూస్ లోక్ సభ ఎన్నికల కోడ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టి 4,73,500/- రూపాయలను సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్, తెలిపారు. పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి రశీదులు లేని 2,76,000/- రూపాయలను, ఉండవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లూరు చెక్ పోస్టు నందు 1,97,500/- రూపాయలను సీజ్ (మొత్తం 4,73,500/- రూపాయలు) చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కారుకొండ విక్రమ్ పొమాల్ లింగం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కారుకొండ విక్రమ్,పోమాల లింగం. కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అధికారం కట్టబెట్టారు అని అన్నారు. తాము కూడా అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

## వివాహ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు





**దేవరకద్ర (కౌకుంట్ల )మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి చెందిన కల్వ నాగవేణి, నరేష్ శెట్టి దంపతుల కూతురు ప్రజ్ఞ సతీష్ ల వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ మొగిల్ అన్న, మీడియా మిత్రులు యాకూబ్, రాజేందర్ గౌడ్, మరియు జానకిరామ్, రవి చిత్తనూర్ ఆంజనేయులు నారాయణ వాకిటి రాము రాజు శేఖర్ రెడ్డి చిత్తనూర్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సురేష్ వేడుకల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



దేవరకద్ర (కౌకుంట్ల )మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సురేష్ జన్మదిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సన్మానించిన దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వెంకటేష్, గూడూరు శేఖర్, భరత్ రెడ్డి, పూణే బాలరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక ఓటరు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్






**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యయుత ప్రభుత్వం రావాలంటే ఓటు అనే వజ్రాయుధాన్ని ప్రతి ఒక ఓటరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్ సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం అంకూరు గ్రామంలోని ఉపాధి హామీ కూలీల దగ్గర స్వీప్ కార్యక్రమం నిర్వహించి ఓటు ప్రాధాన్యతను వివరించారు. ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారిక కేంద్రం వారు లోక్ సభ సాధారణ ఎన్నికల్లో భాగంగా అంకుర్ గ్రామంలోని ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న వారికి అవగాహన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ అందరూ కూడా ఓటు హక్కు లేని వారు నమోదు చేసుకోవాలని మీ పిల్లలు 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు నమోదు చేయించి ఓటు వేసే విధంగా చూడాలన్నారు. ప్రజాస్వామ్యతమైన ప్రభుత్వం రావాలి అంటే ఓటు అనేది వజ్రాయుధమని దానిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి అని సూచించారు. మన ఇంటిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు ,18 సంవత్సరాలు నిండిన వారు అందరూ కూడా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని చెప్పారు. ఓటు వేసేటప్పుడు జాతి, మతం, కులం వర్గం, భాష లాంటి వాటికి ప్రభావితం కాకుండా నిజాయితీతో మంచి వ్యక్తులకు ఓటు వేసి ఎన్నుకోవాలని దాని వల్ల దేశాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఓటు హక్కు సంబంధించినటువంటి దానిపైన ఎలాంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు ఫోన్ చేయవచ్చని చెప్పారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జెండర్ స్పెషలిస్టులు, శ్రీవాణి, సలోమి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# రాత్రి పూట వరుస దొంగతనాలపై గస్తీ, వీధి పోలీసులను కేటాయించాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు




గద్వాల మేజర్‌న్యూస్: రాత్రి పూట వరుస దొంగతనాలపై గస్తీ, వీధి పోలీసులను కేటాయించాలి. సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు రాత్రి పోలీసుల వైఫల్యాలు స్పష్టంగా కన్పిస్తున్నాయిని సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు పేర్కొన్నారు ఈమేరకు గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంత మంది దొంగలపై, క్రిమినల్స్ పై చర్యలు తీసుకున్నారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది,ప్రజల భయంతో అయోమయం చెందుతున్నారని కొన్ని నెలలుగా ఇలాంటి దొంగతనాలు సంఘటనలు జరుగుతున్నాయని దీనిపై పోలీస్ శాఖ ఏకేసులో ఎంత వరకు పురోగతి సంధించిందో ప్రజలకు చెప్పనందున పైగా జాగ్రత్తగా ఉండలని ఆటోల ద్వారా ప్రచారం చేయటంవలన కొంత ప్రజలు ఇంకా ఆందోళనకు గురువుతున్నారని పేర్కొన్నారు. జిల్లా ఏర్పడిన తర్వాతే దొంగతనాలు ఎక్కువైనాయన్నారు. రాత్రి పూట విధి గల్లీ పెట్రోలింగ్ పోలీసులను ఏర్పారచి నిఘా పరివేక్షణ చేయాలని కోరారు. రాత్రి ఎమర్జెన్సీ టీమ్ అండ్ నెంబర్ కేటాయించి సంఘటనల పట్ల స్పాట్ లో వెళ్లి బాధితులకు రక్షణ కల్పించే విధంగా ఉండాలన్నారు. ఎస్పీ విజయకుమార్ ఉన్నప్పుడు దొంగలకు దౌర్జన్య కారులకు ధడా పుట్టించారని తెలిపారు. ఫైరవికారులు, బ్రోకర్ల దందాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎస్పీ ఆఫీస్ కీ ఖాద్దార్ చొక్కాలతో కార్లతో వచ్చేవారికే కాకుండా బైక్ లపై వచ్చే సామాన్యులకు ఉద్యమకారులకు కూడా అనుమతి,అవకాశం ఇవ్వాలని కోరారు. ఒత్తిడిలకు తాలోగ్గకుండా పిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో జరిగే అన్ని దొంగతనాలకు అక్రమ దందాలను ఉక్కుపాదంతో అణిచివేయాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అశన్న,కాశీం, ప్రవీణ్, అనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సి- విజిల్ యాప్ ద్వారా సత్వరమే ఫిర్యాదుల పరిష్కారం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన లపై సి- విజిల్ యాప్ ద్వారా వచ్చిన పిర్యాదులను 100 నిమిషాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ పరిష్కరించాలని, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి. రవి నాయక్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికలకు సంబందించి,మహబూబ్ నగర్, దేవరకద్ర, జడ్చర్ల, నియోజకవర్గా లకు సంబంధించి, 27 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ సిబ్బందికి,సి - విజిల్ యాప్ ద్వార పిర్యాదులు పరిష్కారం సంబంధించి, ఎన్.ఐ.సి. అధికారి, డి.ఐ.ఓ. సత్యనారాయణ మూర్తి చే శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పాత్ర, చాలా ముఖ్యమైనది, పనిపై ఎక్కువ దృష్టి సారించాలని. వచ్చిన సమస్యలను 15 నిమిషాలలో చేరుకొని, ఫిర్యాదులను ,పరిష్కరించాలని, సి - విజిల్ నుండి వచ్చిన ఫిర్యాదులే కాకుండా,మోడల్ కోడ్ నిబంధనలు, ఉల్లంఘన కి సంబంధించి, ఓటర్లను మభ్య పెట్టేందుకు రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ వంటి వాటి పై అభ్యర్థుల దుష్ప్రవర్తనపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే, వాటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను తీసి సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.. ఎన్నికల అధికారులకు చేరుతుంది. ఈ ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సంబంధిత వ్యక్తులపై కఠిన మైన చర్యలు తీసుకోవాలని, సూచించారు. మీ యొక్క వాహనాలను జి. పి ఎస్.కెమెరా ద్వారా కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ,చేస్తాం అని తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా పంపిన ఫోటోలు, వీడియోలు నేరుగా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లకు చేరుతాయని తెలియజేసారు. ఈ సమావేశంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, శివేంద్ర ప్రతాప్, డి. ఫ్.ఓ, సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విభాగాల మధ్య సరిహద్దులను చెరిపివేయాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఎంఐటీ ప్రొఫెసర్ నీలిమ,





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇంజనీరింగ్ విభాగాల మధ్య సరిహద్దులను చెరిపివేయాలని, సంక్లిష్ట వ్యవస్థల్లోని వివిధ కారకాలు, పరస్పర చర్యలకు సమగ్ర పరిష్కారాలను అభివృాఎద్ధి చేయాలని మణిపాల్, ఎంఐటీలోని సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నీలియా బయ్యవు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృాఎత్రిమ మేథ యుగంలో అంతర్ విభాగ పరిశోధన, హెచ్ పీసీ ' అనే అంశంపై గురువారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. కృాఎత్రిమ మేథ యుగంలో సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవడంలో, ఆవిష్కరణలను నడపడంలో అంతర్ విభాగ సహకారం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ నీలిమ నొక్కి చెప్పారు. సమాజ అవసరాలు, వృాఎద్ధి పథాన్ని సంగ్రహించడం, అధిక పనితీరు గల కంప్యూటింగ్, నెల్లిక పరిగణనలు, సంఘంతో మమేకమవడం వంటి వాటిని ఆమె వివరించారు. తమ బంగారు భవిష్యత్తు కోసం కృాఎత్రిమ మేథ పనిభారం కోసం ప్రత్యేక హార్డ్ వేర్ నిర్మాణాలను అభివృాఎద్ధి చేయడంపై ఈసీఈ విద్యార్థులు దృాఎష్టి సారించాలని డాక్టర్ నీలిమ సూచించారు. పనితీరు, శక్తి సామర్థ్యాలను మెరుగుపరచడానికి టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లు, న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్లు, స్పైకింగ్ న్యూరల్ నెట్ వర్క్ల ల వంటి కృాఎత్రిమ మేథ వేగం పెంచడం కోసం నూతనడిజైన్ లను అన్వేషించాలన్నారు. తక్కువ శక్తితో నడిచే కృాఎత్రిమ మేథ ప్రాసెసింగ్ యూనిట్లు, హెచ్ పీసీ కోసం అత్యంత వేగవంతమైన ఇంటర్ కనెక్టులు , కృాఎత్రిమ మేథ-హెచ్ పీసీ ల అనుసంధానం కోసం మెమురీ ఆర్కిటెక్చర్లు, కృాఎత్రిను మేథ ఆధారిత చిల్ల రూపకల్పనతో పాటు విశ్వసించదగ్గ భద్రతం గురించి నేర్చుకోవాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి అతిథిని సత్కరించగా, ఈఈసీఈ విభాగాధిపతి. ప్రొఫెసర్ టి.మాధవి స్వాగతించారు. ప్రొఫెసర్ పి. త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

## సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన పవన్ కుమార్ గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఖైతరాబాద్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం అందచేసి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఎన్నికలు ముగిసిన అనంతరం జిల్లా ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులతో కూడిన చిత్రపటాన్ని అందజేశారు. జిల్లా ఏర్పాటు విషయంలో తనవంతు మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని గతంలోనే ప్రకటించి నేడు ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లిన దానం నాగేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాల్‌రాజ్ యాదవ్, సభ్యులు అశోక్, కృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, జగ్గయ్య తదితరులు ఉన్నారు.



# 4వ ఫ్లాగ్‌షిప్ హెల్త్ ఆఫ్ నేషన్ రిపోర్ట్‌ని ఆవిష్కరించిన అపోలో

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ హెల్త్కేర్ ప్రొవైడర్స్ అయిన అపోలో హాస్పిటల్స్ తన ఫ్లాగ్షిప్ వార్షిక నివేదిక హెల్త్ ఆఫ్ నేషన్ యొక్క తాజా ఎడిషన్ను ఆవిష్కరించింది. భారతదేశంలో క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు, హృాఎదయ సంబంధ వ్యాధులు మరియు మానసిక ఆరోగ్య సమస్యలతో సహా నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల (ఎన్సిడి లు) పెరుగుదలపై నివేదిక వెలుగునిస్తుంది, ఇవన్నీ దేశం యొక్క మొత్తం ఆరోగ్యంపై గణనీయంగా ప్రభావం చూవుతాయి. గ్లోబల్ రేట్లతో పోల్చితే భారతదేశంలో క్యాన్సర్ సంభవం పెరుగుతు ఒడడం, భారతదేశాన్ని ప్రపంచ క్యాన్సర్ రాజధానిగా మార్చడం ముఖ్యంగా ఆందోళనకరం. ప్రీ-డయాబెటీస్, ప్రీ-హైపర్టెన్షన్ మరియు మానసిక ఆరోగ్య రుగ్మతలు వంటి పరిస్థితుల కారణంగా ఆరోగ్య సంరక్షణ భారం సంభావ్య పెరుగుదలను కూడా ఈ నివేదిక అంచనా వేసింది. రెగ్యులర్ హెల్త్ స్క్రీనింగ్ల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, నివేదిక రక్తపోటు మరియు బాడీ మాస్ ఇండెక్స్ స్థాయిలను తగ్గించడంలో వారి పాత్రను నొక్కి చెబుతుంది, తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. భారతదేశంలో ఆరోగ్య తనిఖీల వ్యాప్తిని పెంచాల్సిన అవసరం కొనసాగుతున్నప్పటికీ, ప్రజలు మునుపటి కంటే నేడు మరింత సమగ్రమైన ఆరోగ్య తనిఖీలను ఎంచుకుంటున్నారు, ఇది ఒకరి ఆరోగ్యం మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సానుకూల దశ అని అపోలో డేటా మరింత కనుగొంది. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ వైస్ ఛైర్పర్సన్ డాక్టర్ ప్రీతారెడ్డి మరియుప్రెసిడెంట్ , సీఈఓ డాక్టర్ మధు శశిధర్ లు మాట్లాడుతూ, మన దేశ అభివృాఎద్ధిలో ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను అతిగా చెప్పలేము. మా హెల్త్ ఆఫ్ నేషన్ రిపోర్ట్తో, నాన్-కమ్యూనికేషన్ వ్యాధుల భారంపై దృాఎష్టిని మరియు అవగాహనను ఆకర్షించాలని మేము ఆశిస్తున్నాము మరియు మొత్తం ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థ మరియు దేశం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని మరియు మనం పోరాడగలిగేలా ఏకీకృాఎత దృాఎక్పథాన్ని కలిగి ఉండాలని గట్టిగా విశ్వసిస్తున్నాము. నిజమైన అర్థంలో ఎన్సిడి లు. క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు మరియు ఊబకాయం యొక్క పెరుగుతున్న అంటువ్యాధితో పోరాడటానికి, నిరోధించడానికి మరియు తిప్పికొట్టడానికి తక్షణ జోక్యాల యొక్క ముఖ్యమైన అవసరాన్ని మా పరిశోధనలు ప్రదర్శిస్తాయి. ప్రజలకు అవగాహన కల్పించడం మరియు వ్యక్తిగతీకరించిన నివారణ ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను రూపొందించాల్సిన అవసరం ఎన్నడూ లేనంతగా ఉంది. ఆరోగ్య మౌలిక సదుపాయాలలో పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వడం, నివారణ ఆరోగ్య సంరక్షణ చర్యలను ప్రోత్సహించడం మరియు ఆరోగ్య అసమానతలను పరిష్కరించడం ద్వారా, మన దేశం యొక్క పూర్తి సామర్థ్యాన్ని అన్లాక్ చేయగలమని మరియు సమగ్రమైన మరియు స్థిరమైన అభివృాఎద్ధికి మార్గం సుగమం చేయగలమని విశ్వసిస్తున్నాము .నాన్-కమ్యూని కేబుల్ వ్యాధులు గణనీయంగా పెరగడం, వ్యక్తులు, సంఘాలు మరియు దేశాలకు భయంకరమైన సవాళ్లను విసురుతూ ప్రపంచ ఆరోగ్య దృాఎశ్యంలో తీవ్ర మార్పును సూచి స్తోంది. నివారణ ఆరోగ్య సంరక్షణలో ఆవిష్కరణ మరియు ప్రాప్యతను పెంచడం అనేది మొత్తం ఆరోగ్య సంరక్షణ పరిశ్రమకు తప్పనిసరిగా ప్రాధాన్యతనివ్వాలి. అపోలో హాస్పిటల్స్లో, మేము అత్యంత వ్యక్తిగ`తీకరించిన మరియు ప్రభావవం తమైన సేవలను అందించడానికి హెల్త్కేర్ డెలివరీ అడ్డంకులను అధిగమించడానికి సాంకేతికతను చురుకుగా అనుసంధానిస్తు న్నాము. అని అన్నారు

## రూ. 11,65,000ల నగదు డబ్బును పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్,ఈస్ట్ జోన్ టీలు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా,సంతోష్ ధాబ ప్రాంతంలో లంగర్‌హౌజ్‌లోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఠాకూర్ సోహన్‌సింగ్ (38) వాహనాన్ని తనిఖీ చేయగా, అతనివద్దనుంచి లెక్కకురాని రూ.11,65,000ల నగదును లభించడంతో, అట్టి డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. డబ్బును తీసుకెళ్ళుతున్న వ్యక్తిని,నగదు డబ్బును విచారణ నిమిత్తం షాహినాయత్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో 4.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి 4.4 కిలోల గంజాయి,మూడు సెల్‌పోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలపారు. డి.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం.... అనిల్‌కుమార్(37),హరేంద్ర మోహన్ ఖాన్ (50),పర్వేజ్ ఖాన్ (37)లుకల్పి సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు అక్రమంగా గంజాయిని అధిక ధరకు తమకు తెలిసిన వ్యక్తులకు అమ్మేందుకు తగిన ప్రణాళికను రంచించారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో తమ పోలీసులు మాటువేసి,గంజాయిని అమ్మేందుకు వెళ్ళితున్న ముగ్గురిని తమ పోలీసులు పట్టుకుని,వారివద్దనుంచి 4.4.కిలోల గంజాయితోపాటు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వారిని బోరబండ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు.

# అగ్నితోరణం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః నేతల కప్పగంతులపై కవి ఆర్ద్ర స్పందన ... 1ఃప్రజాస్వామ్యం సిగ్గుపడుతుంది ..నేతల కండువాల మార్పు చూసి.. ప్రజాసేవ కోసమే పాపం అందరి ఆరాటం!.. కూడ బెట్టుకున్నవి రక్షించుకోవడం కోసమేనని జనాలు బాహటంగానే పెదవి విరుస్తున్నారు! 2ఃసంఘటిత,అసంఘటిత కార్మిక కర్షక ..ఉద్యోగ చిరుద్యోగుల దుఃఖాల్ని తుడిచేదెవరు?. .వారి జీవన విధ్వంసాన్ని ఆపేదెవరు? 3ఃవిశ్వవ్యాప్తంగా వీస్తున్నవి యుద్ధోన్మాదగాలులు..క్షేత్రస్థాయిలో దేశాలు అభద్రత అంచుకు జారుకుంటున్నాయి..4ఈ సందిగ్ధ కూడలిలో మనుషులెటువైపు.. నేతలెటువైపు..5ః మనుషులంతా.. చేయిచేయి కలిపి మానవ హారమవ్వాలి..ఆలోచనల్ని కలబోసి చైతన్యమవ్వాలి. .అక్షరాల్ని రగిల్చి అగ్నితోరణమవ్వాలి...!!(రచన ః ఆర్ద్ర)



కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ ఫేజ్-2 కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, రాజారెడ్డి, సలీముద్దిన్, శ్రీనివాస్, వెంకటచారి, రాధాకృాఎష్ణ, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**పానగల్ (మేజర్‌న్యూస్):** గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. బుధవారం ఆయన పానగల్ మండలంలోని ఎతేపల్లి తెల్లరాళ్లపల్లి తండా ఆకునోని పల్లి తండా ధావుత్ ఖాన్ పల్లి పర్యటించిన అనంతరం పానగల్ మండల కేంద్రంలో పర్యటించారు. అదనపు కలెక్టర్ గ్రామాలలో కాలనీలో తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. వేసవిలో గ్రామాలలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు, మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటే తమ దృష్టికి తేవాలని ఆదేశిం చారు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల చేత ప్రతిరోజు రోడ్లను చేయిం చాలని మురుగు కాల్వలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులు చేపట్టాలన్నారు, అదరపు కలెక్టర్ వెంట ఏపిఓ కుర్మయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీ కుమార్ ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## కారు దిగి చేతులు కలిపారు : సొంతగూటికి చేరిన నాయకులు



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్లకు చెందిన పలువురు సీనియర్ నాయకులు కారు పార్టీని వీడి హస్తం గూటికి చేరుకున్నారు. బిఆర్ఎస్‌లో రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్‌గా, ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడిగా పదవులు నిర్వహించిన బాద్మి శివకుమార్‌తో పాటు పలువురు నాయకులు ఉండటం గమనార్హం. స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో గురువారం వీరంతా కాంగ్రెస్ పార్టీలోచేరారు. బాద్మి శివకుమార్‌తో పాటు ఆయన సోదరుడు బాద్మి రవిశంకర్, కుమారుడు బాద్మి ధ్రువ, రవిశంకర్ కుమారుడు శశాంక్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది పెంటయ్య, మిడ్జిల్ మాజీ జెడ్పిటిసి భీమయ్య గౌడ్, జడ్చర్ల మున్సిపల్ కౌన్సిలర్లు చైతన్య చౌహన్, శ్రావణి శ్యామ్, టిఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు వెంకటేష్ గౌడ్, అడ్వకేట్ మాలిక్ షాకీర్, కాశీ విశ్వనాథ్, కె.జనార్ధన్, బ్రహ్మ లింగం, యాదయ్య, యం. బి.వరప్రసాద్, పోల వినోద్, కరాటే మాస్టార్ అశ్వక్, కార్తీక్ రెడ్డి, రాజు తదితరులు ముఖ్యమంత్రిచే కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 90శాతం బిఆర్ఎస్ కంటే ముందు కాంగ్రెస్ లో పని చేసిన వారే కావడం గమనార్హం. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ వాళ్లు తమ కాంగ్రెస్ పార్టీలోకి దయచేసి రావద్దని విజ్ఞప్తి చేసినట్టు స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దగ్గరుండి మరి కండువాలు మార్పించడం కష్ట సుఖాల్లో వెన్నంటి ఉండి కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ కార్యకర్తలకు మింగుడు పడటం లేదని సమాచారం. ఏదేమైనా బతికే ఈ పాత కొత్త కలయిక జడ్చర్ల అభివృద్ధికి ఏమాత్రం దోహదపడనుందో.. ఎలాంటి ప్రకంపనలు తీసుకురానుందో వేచి చూడాలి.

## ఇంటి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి : మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ పట్టణ ప్రజలు బకాయిలుగా ఉన్న ఇంటి పనులను పూర్తిగా చెల్లించి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ఒక ప్రకటనలో కోరారు తెలంగాణ పురపాలక సంఘం చట్టం ప్రకారం 2019సెక్షన్100(1) ప్రకారం 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి న ఇంటి పన్నులు ఏప్రిల్ 30వ తేదిలోపు చెల్లిస్తే పన్నులో 5%రాయితితొ చెల్లించవచ్చు నేను ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# వడదెబ్బకు గురికాకుండ ఉండేందుకు తగిన జాగ్రత్తలను పాటించాలి

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె. సుధాకర్ లాల్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాల్లో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నందున వడ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె. సుధాకర్ లాల్ కోరారు. తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు ప్రజలు వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉందని, అందుకుగాను ముందు జాగ్రత్తలు పాటిస్తూ. తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండలు ఏక్కువగా ఉన్నందున బయటకు వెళ్ళినప్పుడు తప్పని సరిగ్గా గొడుగును వాడాలని, ఏండకు బయటికి వెళ్ళిన సమయంలో తెల్లని లేదా ఇతర రంగుల కాటన్, నూలు వస్త్రాలు ధరించాలన్నారు. నెత్తిపై టోపి లేదా రుమాలును పెట్టుకోవాలని, ఎండలో తిరిగినప్పుడు నీరు, ద్రావణాలు తప్పని సరిగ్గా ఎక్కువగా తీసుకోవాలని, ఉప్పు కలిపిన మజ్జీగ ,ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణమునుకాని, ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణమునుకాని తప్పని సరిగ్గా తీసుకోవాలని తెలిపారు. వీలైనంతవరకు ఎండలో తిరగకుండా ఉదయం 10.00 గంటలలోపు కాని సాయంత్రం 05.00 గంటల తర్వాతకాని పనులు చేసుకోవాలని, ఉపాధి హామీ కూలి పనులకు వెళ్ళేవారు వారి వెంట కావల్సినంత నీటిని తీసుకువెళ్ళాలని, నీడకోసం టెంట్లను వేయించాలన్నారు. తప్పని పరిస్థితుల్లో ఎండలో తిరిగినప్పుడు తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం కలిగిఉండడం, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్ళిన వ్యక్తులను వడదెబ్బకు గురిఅయినట్లుగా గుర్తించవలెనని ఆయన తెలిపారు. వడ దెబ్బకు గురిఅయిన వ్యక్తులకు వెంటనే అందించవల్సిన ప్రథమ చికిత్స ఏమిటంటే నీడ ప్రాంతానికి చేర్పించాలని, చల్లని నీటిలో ముంచిన, తడి గుట్టతో శరీరమంతా తూడుస్తూ ఉండాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేంతవరకు ఈ విధంగా చేయాలన్నారు. వడదెబ్బకు గురిఅయిన వ్యక్తిని ఫ్యాను క్రింద పడుకోబెట్టాలని, దుస్తులను వదులుచేసి, శరీరానికి గాలి తగిలేటట్లు చూడాలన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను తరలించడానికి వెంటనే 108 అంబులెన్సుకు ఫోన్ చేయాలన్నారు, అంత ప్రమాదకరంగా లేకపోతే, వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, ప్రథమ చికిత్స అందించాలన్నారు. ఈ సంవత్సరం ఏండలు, వడగాల్పుల తీవ్రత అధకంగా ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించడం జరిగిందని, ప్రతి వ్యక్తి తగిన జాగ్రత్తలు తీసుకుని వడదెబ్బకు గురికాకుండా తమను తాము రక్షించుకోవడమేగాక ఇతరులకు కూడా పైన తెలిపిన విషయాలను తెలియజేసి, ప్రాణాపాయ పరిస్థితులకు గురికాకుండా చూడవల్సిన బాధ్యత మన అందరిమీద ఉందని తెలిపారు. జిల్లాలోని ప్రజల అవగహన కొరకు జిల్లాలోనీ అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాల పరిధిలోని తహశీల్దార్ ఆఫీస్ లల్లో మరియు అన్ని మండల పరిషత్ ఆఫీసులలో, పోలీస్ స్టేషన్లో, గ్రామ పంచాయతిలల్లో ఓ. అర్. ఎస్. కార్నర్ లను ఏర్పాటు చేసామని తెలిపారు.

## త్రాగునీటి సరఫరాను సక్రమంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్



**గద్వల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కావని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు ఏమైనా లికేజిలు , మరమత్తులు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామ స్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా చేయాలని, ట్యాంకుల నుంచి నల్లాలకు నీటిని సరఫరా చేసే క్రమంలో ఎక్కడ పైప్ లైన్స్ లీకేజీ కాకుండా, వాల్వుల వద్ద సమస్యలు తలెత్తకుండా తరచుగా అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ వేసవిలో ఎక్కడ నీరు వృధా కాకుండా ప్రజలకు అధికారులు తెలియజేయాలన్నారు. ఈ విషయంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు పురపాలికల్లో కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి - జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి




**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధారెడ్డి హాజరైమాట్లాడుతూ మరోసారి దేశానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని ఇక్కడ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దేశంలో మోడీ సర్కార్ ఉండాలని భారతీయ జనతా పార్టీ తోనే పేద ప్రజలకు అభివృద్ధి జరుగుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరు గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలగెర శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, కౌన్సిలర్లు కుమ్మరి శీను, త్యాగరాజు, రజక జయశ్రీ, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చాఅధ్యక్షులు దాస్, తదితరులు ఉన్నారు.

## మూల్యాంకనానికి హాజరు కాకుంటే షోకాస్ నోటీసులు జారీ చేస్తాం - డీఈఓ గోవిందరాజులు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్‌లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకనానికి 140 మంది ఉపాధ్యాయులు గైర్హాజరయ్యారని, వారందరూ రేపటిలోగా మూల్యాంక విధులకు హాజరుకాకుంటే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని నాగర్ కర్నూల్ జిల్లా డీఈఓ గోవిందరాజులు గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. బుధ, గురువారాల్లో 609 మందికి గాను 140 మందికి పైగా ఉపాధ్యాయులు రిపోర్ట్ చేయకపోవటంతో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వారందరూ మూల్యాంకన విధులకు హాజరుకాకుంటే జిల్లా కలెక్టర్ ఆదేశంతో వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేశామని డీఈఓ తెలిపారు. ఇంత మంది విధులకు రాకపోవడంతో సకాలంలో మూల్యాంకనం పూర్తికావటం కష్టమయ్యే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. పదో తరగతి మూల్యాంకనం చేయడం సబ్జెక్ట్ ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం అని ఆయన సూచించారు. శుక్రవారం మూల్యాంకన కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకురాలు విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పేదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456